
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



వికారాబాద్ - మేడ్చల్

జిల్లాల వార్తలు

7

ఆదివారం 13 ఏప్రిల్ 2025



నాగారంలో హనుమాన్ శోభాయాత్ర



వికారాబాద్‌లో హనుమాన్ శోభాయాత్రలో మహిళల మంగళహారతులు



తాండూరులో హనుమాన్ శోభాయాత్ర

జై హనుమాన్

జిల్లా వ్యాప్తంగా హనుమాన్ జయంతిని శనివారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. వేడుకల నేపథ్యంలో ఆంజనేయ స్వామి ఆలయాలను పచ్చని తోరణాలు, పుష్పాలతో అలంకరించారు. అభిషేకాలు, హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు దేవాలయాలకు చేరుకొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పల్లెలు, పట్టణాల్లో నిర్వహించిన శోభాయాత్ర శోభాయమానంగా సాగింది. 'జై హనుమాన్... జై శ్రీరాం' నినాదాలు చేస్తూ యువకులు ర్యాలీలు తీశారు. వేడుకల్లో నాయకులు, ప్రముఖులు సందడి చేశారు.

-ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్, ఏప్రిల్ 12

పల్లెకు పట్టం

ప్రగతి సూచికలు ప్రకటించిన కేంద్రం

- పరిగణనలోకి తొమ్మిది సుపరిపాలన అంశాలు
- ఉమ్మడి జిల్లా నుంచి అగ్రస్థానంలో మూడు గ్రామాలు
- రంగారెడ్డి జిల్లా చిలకమర్రి, వికారాబాద్ జిల్లా దుద్యాల, మేడ్చల్ జిల్లా కేశవరం
- హర్షం వ్యక్తం చేస్తున్న ఆయా పంచాయతీల ప్రజలు
- చివరి స్థానంలో యాలాల మండలం సంగాయిపల్లి తండా

పంచాయతీల్లో జరిగిన అభివృద్ధి, సుపరిపాలన ఆధారంగా కేంద్ర ప్రభుత్వం ఉమ్మడి జిల్లాలోని పలు గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా ప్రకటించింది. 2022-23 నాటికి దేశంలోని గ్రామాలు సాధించిన అభివృద్ధి ఆధారంగా కేంద్ర పంచాయతీరాజ్ శాఖ పురోగతి సూచికలను విడుదల చేసింది. తొమ్మిది సుపరిపాలన అంశాల్లో పురోగతిని అంచనా వేసి ఆయా గ్రామ పంచాయతీలకు స్కోరింగ్ ఇచ్చింది. ఉమ్మడి జిల్లాలో రంగారెడ్డి జిల్లా ఫారూఖ్‌నగర్ మండలం చిలకమర్రి గ్రామం 78.56 శాతం స్కోర్ సాధించి అగ్రస్థానంలో నిలిచింది. అలాగే సర్దార్‌నగర్ 78.39, దుద్యాల 78.41 స్కోర్‌తో రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి. కాగా, మేడ్చల్- మల్కాజిగిరి జిల్లాలో మూడుచింతలపల్లి మండలం కేశవరం గ్రామం 75.47 స్కోరింగ్‌తో ముందు వరుసలో నిలిచింది.



ఫారూఖ్‌నగర్ మండలం చిలకమర్రి గ్రామం



దుద్యాల గ్రామ పంచాయతీ కార్యాలయం



మూడుచింతలపల్లి మండలం కేశవరంలో రైతుబజార్

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లాప్రతినిధి) : సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో ఆయా గ్రామ పంచాయతీలు సాధించిన ప్రగతి ఆధారంగా కేంద్రం ఆదర్శ గ్రామాలను ప్రకటించింది. కాగా, పేదరిక నిర్మూలన, ఆరోగ్యం, చిన్నారులకు అనుకూలమైన సౌకర్యాల కల్పన, తాగునీటి సౌకర్యాలు, పారిశుధ్యం- పచ్చదనం, మౌలిక వసతుల్లో స్వావలంబన, సామాజిక న్యాయం- భద్రత, సుపరిపాలన, మహిళలకు అనుకూలమైన విధానాల ఆధారంగా ఈ జాబితాను రూపొందించింది. కేంద్ర ప్రభుత్వం పంచాయతీ డెవలప్‌మెంట్ ఇండెక్స్ (పీడీఐ) పేరుతో పోర్టల్ ఏర్పాటు చేసి దరఖాస్తులు ఆహ్వానించింది. ఎంపీడీవోలు, ఎంపీవోల ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు పంచాయతీల వివరాలను పోర్టల్‌లో అప్‌లోడ్ చేశారు. మండల, జిల్లా స్థాయి కమిటీలు అభివృద్ధి, సంక్షేమంలో పనితీరు బాగా కనబరిచిన పంచాయతీలను గుర్తించి రాష్ట్ర స్థాయికి

మిగతా 9వ పేజీలో...

జిల్లాల వారీగా అగ్రస్థానంలో నిలిచిన టాప్ ఐదు గ్రామాలు

గ్రామం	మండలం	స్కోరింగ్
రంగారెడ్డి జిల్లా		
చిలకమర్రి	ఫారూఖ్‌నగర్	78.56
సర్దార్‌నగర్	షాబాద్	78.39
ముచ్చింతల	శంషాబాద్	77.99
దేవునిబండతండా	ఫారూఖ్‌నగర్	76.55
కమ్మదనం	ఫారూఖ్‌నగర్	76.54
వికారాబాద్ జిల్లా		
దుద్యాల	బొంరాస్‌పేట	78.41
ఉద్దండపూర్	తాండూరు	77.34
సంగం కలాన్	తాండూరు	77.08
మేకవనంపల్లి	మోమిన్‌పేట	76.82
కోకట్	యాలాల	76.66
మేడ్చల్ జిల్లా		
కేశవరం	మూడుచింతలపల్లి	75.47
కొర్రెముల	ఘట్‌కేసర్	75.31
అంకిరెడ్డిపల్లి	కీసర	75.13
తిమ్మాయిపల్లి	కీసర	74.86
శామీర్‌పేట	శామీర్‌పేట	74.63



విలేకరులతో మాట్లాడుతున్న స్పీకర్ ప్రసాద్‌కుమార్, పక్కన ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి

కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రం అధోగతి

సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి పరుగులు

శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

పరిగి,ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఆరోపించారు. శనివారం పరిగిలోని ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి నివాసంలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డిలతో కలిసి విలేకరులతో మాట్లాడారు. సీఎంగా రేవంత్‌రెడ్డి వచ్చిన తర్వాత రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెడుతోందన్నారు. 16 నెలల పాలనలో ఎంతో అభివృద్ధి సాధించామని చెప్పారు. రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాలను సమానంగా అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌తో వేల కోట్ల నిధులతో అభివృద్ధి జరుగుతుందన్నారు. డీసీసీ అధ్యక్షుడు, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ త్వరలోనే లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ ద్వారా సాగునీరు సాధించి తీరుతామన్నారు. ఈ విషయాన్ని ఇటీవల అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అందుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందన్నారు. ఉద్దండపూర్ వద్ద పనులు ప్రారంభమయ్యాయని, అక్కడి నుంచి జిల్లాకు సాగునీరు రానుందని తెలిపారు. ఆరు గ్యారెంటీల్లో భాగంగా రుణమాఫీ, రైతుభరోసా, మహాలక్ష్మి, గృహజ్యోతి, సన్నాలకు బోనస్, వంటగ్యాస్ పథకాలు ఎక్కడ లేనివిధంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు.

రూ.130 కోట్లతో ప్రాజెక్టుల ఆధునికీకరణ

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఒక్క ఇల్లు కట్టలేదన్నారు. ఇప్పుడు ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు. పరిగికి రైల్వే లైన్, నేవీ రాడార్ స్టేషన్ పనులు కూడా ప్రారంభించామని చెప్పారు. జైభీం, జైబాపు, జై సంవిధాన్‌తో రాజ్యాంగ పరిరక్షణ కోసం పని చేస్తున్నామన్నారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడలేని విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందన్నారు. ఒక్క తాండూరులో రూ.130 కోట్లతో కోట్‌పల్లి, జుంటుపల్లి ప్రాజెక్టులను ఆధునీకరిస్తున్నామని తెలిపారు. ఈ ప్రాజెక్టుల ద్వారా జిల్లాకు సాగునీరు తెచ్చేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. అలాగే రోడ్ల అభివృద్ధి సైతం భారీగా జరుగుతుందన్నారు. సమావేశంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి కె.హన్మంత్ ముదిరాజ్, కాంగ్రెస్ పరిగి పట్టణ అధ్యక్షుడు ఇ.కృష్ణ, డీసీసీ కార్యదర్శులు కదుమ్మూరు ఆనందం, పాలాది శ్రీనివాస్, జింకల యాదయ్య, గండీడ్ అధ్యక్షుడు నారాయణ, గోపాల్, అయూబ్ తదితరులు పాల్గొన్నారు.



పాంబండ గిరి ప్రదక్షిణ చేస్తున్న భక్తులు

భక్తిశ్రద్ధలతో గిరి ప్రదక్షిణ

కులకచర్ల, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పాంబండ శివనామ స్మరణతో మారుమోగింది. శనివారం సాయంత్రం నిర్వహించిన గిరి ప్రదక్షిణలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఆలయ చైర్మన్ కోట్ల మైపాల్‌రెడ్డి, ఈవో బాలనర్సయ్య భక్తులకు అవసరమైన వసతులను దగ్గరుండి పర్యవేక్షించారు. ఆ గ్రామానికి చెందిన బిలకంటి హైమావతి హన్మంత్‌రెడ్డి భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు నర్సింహారెడ్డి, వక్త భాస్కరయోగి, బీజేపీ జిల్లా నాయకులు వెంకటయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషి

ఘట్‌కేసర్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): వాహనాల డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కేంద్రం చర్యలు తీసుకుంటుందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. శనివారం పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలోని రాష్ట్రీయ విద్యాకేంద్రంలో రెండురోజుల భారతీయ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ మజ్దూర్ (బీపీటీఎంఎం) మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్లకు సామాజిక భద్రత, ఇన్సూరెన్స్, ఆరోగ్యబీమాల విషయంలో ప్రత్యేక దృష్టిపెట్టిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత రావడానికి తొమ్మిదిన్నరేళ్ల సమయం పడితే రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై కేవలం తొమ్మిది నెలల సమయంలోనే వచ్చిందన్నారు. భారతీయ మజ్దూర్ సంఘ్ ఇప్పుడు దేశంలోనే నంబర్ వన్ కార్మిక సంఘమని ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు హిరణ్యా పాండ్యా అన్నాడు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, అశీష్‌దత్తా, రవిశంకర్, దుర్గైరాజ్, వాత్సాయన్, మల్లేశం, రాంరెడ్డి రామ్మోహన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ ఈటల రాజేందర్

రాజ్యాంగ పరిరక్షణకు ఉద్యమించాలి

ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫహీం



ప్రతిజ్ఞ చేస్తున్న కాంగ్రెస్ నేతలు

ఘట్‌కేసర్, ఏప్రిల్12 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగంలో పొందుపర్చిన ప్రజా హక్కులను కాలరాసేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పికొట్టేందుకు సిద్ధం కావాలని ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫహీం అన్నారు. శనివారం అన్నోజిగూడ లక్ష్మీనర్సింహ కాలనీలో నిర్వహించిన జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమంలో ఆయన కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వజ్రేశ్‌యాదవ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రక్షించుకోవడం ప్రతీ ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు. ఈ సందర్భంగా రాజ్యంగ పరిరక్షణ కోసం ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మహేశ్‌గౌడ్, బాలగోని వెంకటేశ్‌గౌడ్, గణేశ్, దేవేందర్, హేమంత్, కృష్ణారెడ్డి, ప్రవీణ్, ఎర్ర మాధవి, మల్లికార్జున్‌రెడ్డి, శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జీవో 129ను సవరణ చేయాలి

రెవెన్యూ అధికారుల జేఏసీ అధ్యక్షుడు శ్రీహరి

9



- ఆధునిక హంగులతో కొత్త భవనాల నిర్మాణం
- వికారాబాద్, తాండూరు, కొడంగల్, పరిగిలో భవనాలు
- రూ. 16.12 కోట్ల అంచనాలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు
- గ్రీన్ సిగ్నల్ రాగానే టెండర్ల ప్రక్రియ ప్రారంభం
- ఆశగా పాఠకుల ఎదురుచూపు

గ్రంథాలయాలకు మహర్దశ!

వికారాబాద్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలోని గ్రంథాలయాలకు మహర్దశ పట్టనుంది. నియోజకవర్గ కేంద్రాల్లోని లైబ్రరీలకు కొత్త భవనాలు నిర్మించే ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. జిల్లా కేంద్ర గ్రంథాలయంతో పాటు తాండూరు, పరిగి, కొడంగల్ నియోజకవర్గ కేంద్రాల్లో ఆధునిక హంగులతో కొత్త భవనాలను నిర్మించనున్నారు. వికారాబాద్‌లో జిల్లా కేంద్ర గ్రంథాలయ భవనం రూ.7.27 కోట్లతో నిర్మించాలని ప్రతిపాదించగా, తాండూరులో రూ.2.95 కోట్లు, పరిగిలో రూ.2.95 కోట్లు, కొడంగల్‌లో రూ.2.95 కోట్లతో భవనాలను నిర్మించాలని ప్రతిపాదించారు. పరిగి మినహా మిగతా మూడు చోట్ల కొత్త భవనాలు ఎక్కడ నిర్మించాలనే విషయమై ఇప్పటికే ఓ స్పష్టత వచ్చింది. వికారాబాద్‌లో ప్రస్తుతం కొనసాగుతున్న జిల్లా కేంద్ర గ్రంథాలయం భవనం 1964లో నిర్మించగా, ఆ భవనం ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుంది. దాన్ని కూల్చివేసి ఆ స్థలంలోనే కొత్త భవనం నిర్మించాలని ప్రతిపాదించారు. ఇక్కడ గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు మరో రెండు అంతస్థులు నిర్మించనుండగా, తాండూరు, పరిగి, కొడంగల్‌లలో గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు

మిగతా 10వ పేజీలో...

గ్రీన్ సిగ్నల్ రాగానే టెండర్లు

ఇప్పటికే కొత్త భవనాలు నిర్మించే ప్రతిపాదనలు ప్రభుత్వానికి చేరాయి. సీఎం ఆమోద ముద్ర పడిన తర్వాత ఇందుకు సంబంధించి ఆర్థిక శాఖ నుంచి అనుమతులు వెలువడగానే టెండర్ ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి పేర్కొన్నారు. కాగా, నిధులు మంజూరు చేసేందుకు సీఎం అంగీకరించిన తర్వాతనే గ్రంథాలయాలకు కొత్త భవనాలు నిర్మించేందుకు ప్రతిపాదనలు తయారు చేసినట్లు తెలుస్తోంది. ఈ నాలుగు గ్రంథాలయాలను రానున్న రోజుల్లో డిజిటల్ లైబ్రరీలుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని హంగులతో డిజైన్ చేయనున్నట్లు తెలిసింది.



ఆలయ కమిటీ ఛైర్మన్ల నియామకం



నియామక పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

తాండూరు, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): తాండూరు నగరేశ్వర, సద్గురు పోట్ల మహరాజ్ ఆలయ ట్రస్ట్ బోర్డు కమిటీలను నియమిస్తూ తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి నియామక పత్రాలను అందజేశారు. దేవాదాయ ధర్మదాయ శాఖ అధికారులు జారీచేసిన ఉత్తర్వులను శనివారం క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. నగరేశ్వర ఆలయం కమిటీ ఛైర్మన్‌గా దాదాపురం సతీష్, పోట్ల మహరాజ్ ఆలయం కమిటీ ఛైర్మన్‌గా ప్రసాద్‌గౌడ్‌లను ఎన్నుకున్నారు. అలాగే కోట్ల మహరాజ్ ఆలయ బోర్డు సభ్యులుగా ఎస్.ప్రసాద్‌గౌడ్, ఎస్.రాజ్‌కుమార్, ఎ.నవీన్ కుమార్, జగన్నాథం, ఎస్.సాయిదమ్మ, కె.శ్రీనివాసులు ట్రస్టు బోర్డుసభ్యులుగా నియమించారు. అదేవిధంగా నగరేశ్వర దేవాలయం ట్రస్టు బోర్డు సభ్యులు డి.సతీష్ కుమార్, ఎ.సంతోష్‌కుమార్. ఎస్.సతీష్, కె.అనిల్ కుమార్, దాదాపురం గురురాజ్, ఎస్.ఉజ్వలను నియమించారు. సీనియర్ అర్చకులను అఫీషియో సభ్యులుగా నియమించారు.










సమాజ పోకడలపై అవగాహన పెంచుకోవాలి


వీర్‌శెట్టిపల్లిలో సీసీ రోడ్డు ప్రారంభిస్తున్న ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి

పెద్దేముల్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): మారుతున్న సమాజ పోకడలపై యువత అవగాహన పెంచుకోవాలని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. మంబాపూర్, నర్సాపూర్, గాజీపూర్ గ్రామాల్లో శనివారం ఉపాధి హామీ, ఎంపీలాడ్స్‌తో చేపట్టిన సీసీ రోడ్లను ఆయన ప్రారంభించారు. అనంతరం సమావేశాల్లో మాట్లాడుతూ.. చదువుకున్న వ్యక్తి ఎప్పుడు ఖాళీగా కూర్చోవద్దని సూచించారు. ఏదో ఒకపని ని హాబీగా చేసుకోవాలని, లేదంటే మరిన్ని ఉన్నత చదువులు చదవాలని హితవు చెప్పారు. ఎన్నికల సమయాల్లోనే రాజకీయా లని, మిగతా సమయాల్లో ప్రజాసంక్షేమం, అభి వృద్ధికి పాటుపడాలన్నారు. అభివృద్ధికి తాను రాష్ట్రప్రభుత్వంతో కలిసి పనిచేస్తానన్నారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులను రాష్ట్రం రాబట్టడం లేదన్నారు. రాష్ట్రం 30శాతం నిధులివ్వలేక రూ.వేలకోట్లు రావడం లేదన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కొప్పుల రాజశేఖర్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రమేష్, పట్టణాధ్యక్షుడు మల్లేశం, మండల అధ్యక్షుడు వీరేశం, రాము, శ్రీకాంత్, టి.కృష్ణ, నారాయణ, గోపాల్ పాల్గొన్నారు.


సదుపాయాల కల్పనే లక్ష్యం

తాండూరు రూరల్: గ్రామాల్లో ప్రజలకు సదుపాయాలు కల్పనే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. తాండూరు మండలం వీర్‌శెట్టిపల్లి, గోనూరు గ్రామాల్లో రూ.27 లక్షలతో వేసిన సీసీ రోడ్డును జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు శ్రీహరితో కలిసి ప్రారంభించారు. కోట్లాది రూపాయలతో సీసీ రోడ్లు, డ్రెయి న్లు నిర్మిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ బాలేశ్వర్‌గుప్తా, మాజీ ఎంపీటీసీ నరేందర్‌రెడ్డి(సాయిరెడ్డి,) మాజీ సర్పంచ్ గోవింద్, శ్రీనివాస్, వెంకట్, శేఖాపురం ఆంజనేయులు, విజయ్‌కుమార్, సుదర్శన్‌గౌడ్, వై.శివకుమార్, కృష్ణ, అనంత్‌రెడ్డి, భద్రేశ్వర్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు. అనంతరం వీర్‌శెట్టిపల్లిలో బీజేపీ జెండాను ఆవిష్కరించారు. గోనూరులో ఎంపీని మాజీ సర్పంచ్ గోవింద్, శ్రీనివాస్‌లు ఘనంగా సన్మానించారు.

అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

బషీరాబాద్: గ్రామాలభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. బషీరాబాద్ మండలం మంతట్టిలో ఎంపీ నిధులు రూ.10లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డును పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేష్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం మట్లాడుతూ గ్రామాల్లో బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు కృషిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు రాజ్‌కుమార్ కులకర్ణి, బీజేపీ మండలాధ్యక్షుడు జగన్, గ్రామస్తులు హన్మంత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ దశరథ్, బోయిని వెంకటప్ప, ఎస్.అనిల్, ఎస్.నవీన్, తలారి రవి, టి.ఆంశపాల్, ప్రశాంత్, టి.నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి ప్రతీ ఒక్కరు కృషిచేయాలి


జల నారాయణను ప్రారంభిస్తున్న జడ్జి అభిషేక్‌రెడ్డి

కందుకూరు, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వాలు అందిస్తున్న ప్రోత్సాహంతో పాటు ప్రతి ఒక్కరు కృషిచేయాలని హైకోర్టు జడ్జి ఎ.అభిషేక్‌రెడ్డి అన్నారు. లేమూరులో శ్రీదేవి భూదేవి సహిత వేంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో మాణ్యంబావి ప్రథమ వార్షికోత్సవాలను నిర్వహిస్తున్నారు. శనివారం జల నారాయణను జడ్జి ప్రారంభించారు. యువత దైవభక్తిని అలవర్చుకోవాలని కోరారు. లేమూరులో బ్రహ్మోత్సవాల నిర్వాహకులను అభినందించారు. హైకోర్టు రిటైర్డ్ జడ్జి సీవీ.నాగార్జునరెడ్డి, రాష్ట్ర ప్రణాళికాబోర్డు వైస్‌చైర్మన్‌జి.చిన్నారెడ్డి, గుంటూరు జిల్లాజడ్జి సాయికల్యాణ్ చక్రవర్తి, కల్వకుర్తి ఎమ్మెల్యే నారాయణరెడ్డిలు ఉత్సవాల్లో పాల్గొని పూజలు చేశారు. ఈ నెల 14 వరకు నిర్వహించే ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం స్వామివారి కల్యాణాన్ని జరిపిస్తామని ఆలయ ఛైర్మన్ జి.కొండారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే టి.కృష్ణారెడ్డి, ఏపీ బార్‌కౌన్సిల్ మెంబర్ పి.నర్సింగరావు, ఆలయ వైస్‌చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, ఆలయ కమిటీ మెంబర్లు జి.మల్లేష్, ఢిల్లీ బాలకృష్ణ, ఐలయ్య, జైపాల్, రాఘవేందర్, భూపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ డి.గణేష్, మాజీ ఎంపీటీసీ హన్మంత్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఎంను కలిసిన కిషన్‌రెడ్డి



ఆమనగల్లు/మాడ్గుల, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఆమనగల్లు మార్కెట్ మాజీ ఛైర్మన్, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భట్టు కిషన్‌రెడ్డి శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. కల్వకుర్తి నియోజకవర్గం, మాడ్గుల మండలంలో నెలకొన్న సమస్యలను సీఎం దృష్టికి తీసుకుపోయినట్లు కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. అభివృద్ధి పనులకు నిధులు ఇవ్వాలని సీఎంను కోరగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. నామినేటెడ్ పదవుల్లో తనకు అవకాశం కల్పించాలని ఆయనను కోరానని తెలిపారు.

ఇద్దరు షాద్‌నగర్ జర్నలిస్టులకు అవార్డు


అవార్డు అందుకుంటున్న సత్యనారాయణగౌడ్, ఖాజాపాషా

షాద్‌నగర్ అర్బన్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్‌కు చెందిన జర్నలిస్టులు ఖాజాపాషా బహుముఖ ప్రజ్ఞాశాలి అవార్డును, మిద్దెల సత్యనారాయణగౌడ్ ఉత్తమ జర్నలిస్టు అవార్డును అందుకున్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏపీ ప్రభుత్వం శనివారం అవార్డుల ప్రదానోత్సవాన్ని నిర్వహించింది. మాజీ సీజేఐ ఎన్వీ.రమణ అవార్డులను, ప్రసంశాపత్రాలందజేశారు. అవార్డు రావడం సంతోషంగా ఉందని ఖాజాపాషా, సత్యనారాయణ తెలిపారు.

క్రీడల కోసం సమయాన్ని కేటాయించాలి


క్రికెట్ గ్రౌండ్‌ను ప్రారంభిస్తున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వజ్రేశ్‌యాదవ్

ఘట్‌కేసర్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరు నిత్యం కొంత సమయాన్ని క్రీడల కోసం కేటాయించాలని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ అన్నారు. పోచారం సంస్కృతి టౌన్‌షిప్‌లో శనివారం ఎంఎస్‌డీ క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ గ్రౌండ్‌ను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో మానసిక ప్రశాంతత కరువవుతోందని అన్నారు. అన్నీ మర్చిపోయి ఉల్లాంగా ఉంచేవి ఆటలు మాత్రమే అని గుర్తుచేశారు. చిన్నా పెద్దా తేడాలేకుండ ప్రతీ ఒక్కరు రోజూ కొంతసేపు క్రీడామైదానాల్లో గడపటం వల్ల ఉత్సాహంగా ఉండే అవకాశం ఉందన్నారు. మల్లేష్, సత్యం దుర్గాప్రసాద్‌లు తమపేర్ల మీద క్రికెట్ అకాడమిని ఏర్పాటు చేసి అనేక మందికి క్రికెట్ ఆటలో శిక్షణనివ్వడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో టౌన్‌షిప్ కార్యదర్శి ఇందిరా ప్రియదర్శిని, ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, నాయకులు మహేష్, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శశిధర్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

పాఠశాలల్లో సౌకర్యాలను కల్పించాలి


ఎంపీ రాజేందర్‌ను వినతిపత్రం అందజేస్తున్న శ్రీనివాస్

శామీర్‌పేట, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను కల్పించాలని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు మండల బీజేపీ నాయకులు విన్నవించారు. జిల్లా బీజేపీ అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీ మండల అధ్యక్షుడు కొర్వి క్రిష్ణ, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, ఇతర నాయకులు శనివారం ఎంపీని కలసి వినతిపత్రం అందజేశారు. పొన్నాల్, తుర్కపల్లి గ్రామాల్లోని ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో సైన్స్ ల్యాబ్, లైబ్రరీ రూమ్, డయాస్ షెడ్, కంప్యూటర్ రూమ్, తాగునీటి సౌకర్యాలు లేవన్నారు. విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని నాయకులు ఎంపీకి వివరించారు. పాఠశాలల్లో విద్యార్థులకు సౌకర్యాలను కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, అరకొర సౌకర్యాలతో ఇక్కట్లు పడుతున్నారని ఈ సందర్భంగా ఎంపీకి తెలిపారు. ఈ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను కల్పించేలా చొరవ తీసుకుని ఎంపీ కోటా నుంచి నిధులను కేటాయించాలని జిల్లా బీజేపీ అధ్యక్షుడు శ్రీనివాస్. ఎంపీ ఈటల రాజేందర్‌ను కోరారు.

పీర్ల కొట్టం నిర్మాణానికి నిధులు కేటాయించాలి

కీసర: కీసరలోని పీర్ల కొట్టం నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఎంపీ రాజేందర్‌కు కీసరలోని మైనార్టీలు బీజేపీ నాయకులతో కలిసి ఎంపీ నివాసంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కీసర మైనార్టీ సభ్యులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

'రాజీవ్ యువ వికాసం' సర్వర్ డౌన్

దుద్యాల, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రవేశపెట్టి న రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తులకు యువత మీసేవ కేంద్రాల వద్ద బారులుతీరుతున్నారు. మూడు రోజులుగా సర్వర్ డౌన్‌తో ఇబ్బందులు పడుతున్నారు. సర్వర్ బిజీ వస్తోంది. సాయంత్రం వరకు మీ సేవ, ఇంటర్‌నెట్ కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నా రు. ఆదాయం, క్యాస్ట్ సర్టిఫికెట్లకు రోజుల తరబడి వేచి చూసే పరిస్థితి ఏర్పడింది. దరఖాస్తులకు ఈ నెల 14వరకు గడువు ఉండటంతో యువతీ, యువకులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం మరోసారి గడువు పెంచాలని యువతీ, యువకులు కోరుతున్నారు.

కీసర పీహెచ్‌సీ వైద్యాధికారిగా మనుజారెడ్డి



కీసర, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): కీసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా మనుజారెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. కొంత కాలంగా సంగారెడ్డి, బిల్లాల్‌పూర్ మండల వైద్యాధికారిగా విధులు నిర్వహించిన మనుజారెడ్డి బదిలీపై కీసర పీహెచ్‌సీ వైద్యాధికారిగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు.



స్థల వివాదంతో అంత్యక్రియల నిలిపివేత

పూడూరు, ఏప్రిల్12(ఆంధ్రజ్యోతి): కోర్టు కేసులో ఉన్న స్థల వివాదంతో ఓ వృద్ధుడి అంత్యక్రియలు నిలిచిపోయాయి. పోలీసుల జోక్యంతో వివాదం సద్దుమనిగింది. వివరాల్లోకి వెళితే.. కుత్బుల్లాపూర్‌నకు చెందిన బుగ్గయ్య(85) శనివారం మృతిచెందాడు. ఆయన అంత్యక్రియలకు కుటుంబ సభ్యులు గ్రామ శ్మశాన వాటికకు చేరుకున్నారు. అయితే శ్మశాన వాటిక పక్కన గ్రామానికి చెందన రవీందర్‌రెడ్డి స్థలం ఉంది. ఆయన స్థలంలో శ్మశాన వాటిక కోసం ఉపయోగిస్తున్నారని ఆయన కోర్టు నుంచి స్టే తెచ్చుకున్నాడు. దీంతో రవీందర్‌రెడ్డి తన స్థలంలో అంత్యక్రియలు నిర్వహించడానికి వీల్లేదంటూ బుగ్గయ్య కుటుంబ సభ్యులకు తెలిపాడు. ఇదేంటని వారు ప్రశ్నించగా దీంతో రవీందర్‌రెడ్డి చెన్‌గోముల్ పోలీసులను ఆశ్రయించి స్టే విషయాన్ని పోలీసులకు తెలిపాడు. గ్రామానికి చేరుకున్న పోలీసులు ఇరువర్గాలకు నచ్చజెప్పి, బుగ్గప్ప అంత్యక్రియలు మరోచోట నిర్వహించాలని, కోర్టు స్టేలో ఉన్న స్థలంలో ఎలాంటి పనులు చేయొద్దని నచ్చజెప్పారు. దీంతో వృద్ధుడి అంత్యక్రియలో మరోచోట నిర్వహించారు.

సీఐ జానకీరామ్‌రెడ్డికి సన్మానం

ఆమనగల్లు, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ఆమనగల్లు సీఐగా బాధ్యతలు చేపట్టిన జానకీరామ్‌రెడ్డిని శనివారం కాంగ్రెస్ జిల్లా నాయకులు విజయ్ నాయక్, ఇతర నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. సీఐని పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని సీఐ కోరారు. భాస్కర్, స్వామి, దేవేందర్, కుమార్, అనిల్ ఉన్నారు.

సీఐ జానకీరామ్ రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు


పల్లెకు పట్టం

(7వ పేజీ తరువాయి)

పంపించగా, అక్కడ మరోసారి పరిశీలించి జాతీయ స్థాయికి ప్రతిపాదించారు. కాగా, 90 నుంచి 100 స్కోర్ సాధించిన గ్రామాలను అచీవర్స్‌గానూ, 75 నుంచి 90 స్కోర్ సాధించిన గ్రామాలను ఫ్రంట్ రన్నర్స్‌గా ఏటా ప్రకటిస్తుంది. అయితే ఈ సారి దేశంలో ఒక్క గ్రామానికి కూడా అచీవర్స్ హోదా దక్కలేదు. ఫ్రంట్ రన్నర్స్‌గా నిలిచిన గ్రామాల జాబితాలో ఉమ్మడి జిల్లాకు చెందిన పలు గ్రామాలు కూడా ఉన్నాయి.

రాష్ట్రంలోనే చివరి స్థానంలో..

సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో ఫారూఖ్‌నగర్ మండలంలోని గ్రామాలు ముందు వరుసలో ఉండగా హైదరాబాద్ మహానగారానికి ఆనుకుని ఉన్న శంకరపల్లి మండలంలోని పలు గ్రామాలు అట్టడుగు స్థానంలో ఉండడం గమనార్హం. ఇక యాలాల్ మండలం సంగాయిపల్లి తండా రాష్ట్రంలోనే అతి తక్కువ స్కోర్ సాధించిన పంచాయతీల్లో చివరి నుంచి రెండో స్థానంలో నిలిచి అపఖ్యాతిని మూటకట్టుకుంది.

ప్రజల సహకారంతోనే..



ప్రజల సహకారంతోనే గ్రామంలో అభివృద్ధి సాధించాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన నిధులతోనే ముందుకు వెళ్లాం. పల్లెల అభివృద్ధికి ప్రజల సహకారం ఎంత అవసరమో.. ప్రభుత్వ చేయూత కూడా అంతే అవసరం. మరిన్ని సౌకర్యాలు, సదుపాయాల కోసం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయాలి. కంప్యూటరీకరణ, నెట్‌వర్క్ సౌకర్యం కల్పించాలి. చేపట్టిన పనులకు బిల్లులను సకాలంలో విడుదల చేయాలి. విద్య, ఆరోగ్యం, పర్యావరణ సమస్యల పరిష్కారానికి తాము చేస్తున్న కృషికి ప్రభుత్వం కూడా సహకారం అందించాలి.

- మాధవి, మాజీ సర్పంచ్, చిలకమర్రి

జిల్లాల వారీగా చిట్టచివరి స్థానాల్లో నిలిచిన ఐదు గ్రామాలు

రంగారెడ్డి జిల్లా

గ్రామం	మండలం	స్కోర్
పర్వేద	శంకరపల్లి	46.76
కాచారం	శంషాబాద్	48.96
ఇర్రికుంట తండా	శంకరపల్లి	49.56
ఎర్వగూడ	శంకరపల్లి	50.14
టంగటూరు	శంకరపల్లి	51.05
వికారాబాద్..		
ముకుందాపూర్	యాలాల్	42.15
కిష్టాపూర్	యాలాల్	42.61
నంద్యానాయక్ తండా	బషీరాబాద్	42.63
దౌలాపూర్	యాలాల్	43.61
సంగాయిపల్లి తండా	యాలాల్	43.98
మేడ్చల్-మల్కాజిగిరి		
లింగాపూర్ తండా	ఎంసీపల్లి	60.16
కోనాయిపల్లి	మేడ్చల్	61.92
ఆదర్శపల్లి	ఎంసీపల్లి	62.01
గోధుమకుంట	కీసర	63.03
నర్సంపల్లి	కీసర	63.51



కేశవరంలో రోడ్డు ఊడుస్తున్న పంచాయతీ సిబ్బంది

సుపరిపాలనకు కేరాఫ్ కేశవరం

మూడుచింతలపల్లి, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): మండలంలోని కేశవరం పట్టణాలకు దీటుగా అభివృద్ధి సాధిస్తోంది. కేంద్ర పంచాయతీరాజ్ శాఖ డెవలప్‌మెంట్ ఇండెక్స్‌లో 76శాతం పీడీఈ సాధించి మేడ్చల్ జిల్లాలో మొదటి స్థానంలో నిలిచింది. గతంలో రోడ్లపై పారిన మురుగు నీరు, వెలగని వీధి దీపాలతో, చెత్తతో గ్రామ పరిశుభ్రత అస్తవ్యస్తంగా ఉండేది. గ్రామానికి వచ్చిన ప్రభుత్వ నిధులను సక్రమంగా వినియోగించుకుంటూ ప్రణాళికాబద్ధ అభివృద్ధి సాధించారు. సెగ్రిగేషన్ షెడ్డులో సేంద్రీయ ఎరువు తయారు చేసి హరితహారం మొక్కలకు వేస్తూ, మిగిలితే రైతులకు అమ్మి పంచాయతీ ఆదాయం సమకూర్చుకుంటోంది. ఇం టింటికి నల్లా కనెక్షన్ ఇచ్చారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాల్లోని 173 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నారు. ఐదేళ్లలోపు చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అంగన్‌వాడీ సేవలందిస్తున్నారు. గ్రామంలో 244 మందికి సంక్షేమ పింఛన్లు అందుతున్నాయి. కేశవరంలో 53 మహిళా సంఘాల్లో 550మంది సభ్యులున్నారు. వీరు రూ.2.78 కోట్ల బ్యాంకు రుణాలు తీసుకొని ఉపాధి పొందుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు 2,631యూనిఫాంలు కుట్టి ఆర్థిక లబ్ధి పొందారు.

పచ్చగా దత్తత గ్రామం

రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలు ఏపుగా పెరిగాయి. ఖాళీ ప్రదేశాలు, ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాలు పచ్చదనంతో కళకళలాడుతున్నాయి. పల్లెప్రకృతి వనంలో 2,500 మొ క్కలు, నర్సరీలో 20,000 వేలకుపైగా మొక్కలను పెంచుతున్నారు. గ్రామాన్ని మాజీ సీఎం కేసీఆర్ దత్తత తీసుకుని అభివృద్ధి పనులకు ఎస్‌డీఎఫ్ కింద రూ.12కోట్లు కేటాయించారు. పంచాయతీ కార్యాలయం, షాపింగ్ కాంప్లెక్స్, వాటర్ ట్యాంక్, ఫంక్షన్‌హాల్, రైతుబజార్, వైకుంఠధా మం, డంప్ యార్డు, సెగ్రిగేషన్ షెడ్డు, ఆరోగ్య కేంద్రం, లైబ్రరీ, స్కూళ్లు, మహిళా సంఘ భవనం.. ఇలా పలు నిర్మాణాలు చేశారు.



కేశవరంలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

ప్రధాన సమస్యలను పరిష్కరించాం



గ్రామ అభివృద్ధే లక్ష్యంగా అందరం కలిసి పనిచేశాం. ప్రభుత్వ నిధుల గురించి గ్రామస్తులతో చర్చించి అభిప్రాయాలు సేకరించి అందుకనుగుణంగా నిధులను వెచ్చించాం. ప్రధాన సమస్యలను పరిష్కరించాం. గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడంలో అధికారులు, గ్రామస్తులు సహకరించారు. వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నా. జాతీయ స్థాయిలో కేశవరం ఉత్తమ పంచాయతీగా ఎంపికవడం సంతోషంగా ఉంది.

- ఉడుతల జ్యోతి, మాజీ సర్పంచ్, కేశవరం

అభివృద్ధిలో చిలకమర్రి భేష్



చిలకమర్రి గ్రామం

షాద్‌నగర్/షాద్‌నగర్ రూరల్: ప్రజాభాగస్వామ్యం, ప్రభుత్వ సహకారం, సమష్టి కృషితో ఫరూఖ్‌నగర్ మండలం చిలకమర్రి గ్రామం స్థిరాభివృద్ధి సాధించిందని కేంద్ర పంచాయతీరాజ్ శాఖ వెల్లడించింది. పురోగతి సూచికలో గ్రామం మొదటి స్థానంలో నిలిచింది. 2022-2023లో ఈ గ్రామం 99శాతం పీడీఐ స్కోర్ సాధించింది. సామాజిక న్యాయం, సామాజిక భద్రత, పేదరిక నిర్మూలన, ఆరోగ్యం, చిన్నారులకు స్నేహపూర్వక వాతావరణం, ప్రజలకు తాగునీటి సరఫరా, పరిశుభ్రత-పచ్చదనం, స్వ యం సమృద్ధి, సుపరిపాలన, మహిళలకు అవకాశాలు అనే తొమ్మిది అంశాలను కేంద్రం ప్రమాణికంగా తీసుకుంది. కేంద్రం పంచాయతీ ఇండెక్స్ పేరుతో పోర్టల్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానించింది.

అభివృద్ధి వైపు దూసుకుపోతున్న గ్రామం ...

చిలకమర్రి సంపూర్ణాభివృద్ధి వైపు అడుగులు వేస్తోంది. 2వేల జనాభా ఉన్న ఈ గ్రామం కంఠం 16ఎకరాల్లో, రెవెన్యూ విస్తీర్ణం 1078ఎకరాలు ఉంది. చిలుకమర్రిలో 28మహిళా సంఘాల్లో 336 మంది సభ్యులు ఉన్నారు. మహిళలు బ్యాంకు రుణాలు తీసుకొని వ్యాపారాలు నిర్వహిస్తూ ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారు. గ్రామ ప్రాథమిక పాఠశాలలో 60 మంది విద్యార్థులున్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో 24 మంది చిన్నారులు ఉన్నారు. వారందరికీ పౌష్టికాహారం అందిస్తున్నారు. గ్రామంలో 204 మంది సంక్షేమ పింఛన్లు పొందుతున్నారు. ఎకరం పల్లె ప్రకృతివనంలో 500కుపైగా మొక్కలను పెంచుతున్నారు. దీన్ని పల్లెపార్కుగా రూపొందించారు. రోడ్లకు ఇరు పక్కల చెట్లను పెంచుతున్నారు. చెత్తను రోడ్ల పక్కన వేయరు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్నారు. ఇంటింటికీ నల్లా కన్షెన్లను ఇచ్చారు. 15రోజుకోసారి వాటర్ ట్యాంకును శుద్ధిచేస్తున్నారు. గ్రామస్తులందరికీ వ్యవసాయ భూములుండటం, వాటిని సాగు చేస్తుండటంతో గ్రామంలో పేదరికం పెద్దగా లేదు.



గ్రామంలో సీసీ రోడ్లు

సుస్థిరాభివృద్ధికి సూచిక దుద్యాల



పల్లె ప్రకృతి వనంలో పరిశుభ్రత పనులు చేపడుతున్న పంచాయతీ కార్మికులు

దుద్యాల/వికారాబాద్(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): సుస్థిరాభివృద్ధి సాధించిన పంచాయతీల్లో దుద్యాల అగ్రస్థానంలో నిలిచింది. కేంద్ర పంచాయతీరాజ్‌శాఖ వెల్లడించిన పంచాయతీల పురోగతి సూచికలో దుద్యాల 65.34పీడీఐ స్కోర్ సాధించి మొదటి స్థానంలో నిలిచింది. ఎంపీడీవోలు, ఎంపీవోల ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు వివరాలను పోర్టల్‌లో అప్‌లోడ్ చేశారు. పంచాయతీల వివరాలు రాష్ట్రస్థాయికి.. అక్కడ స్క్రూటినీ తర్వాత జాతీయస్థాయికి ప్రతిపాదించారు.

మహిళల ఆర్థిక స్వావలంబన

దుద్యాలలో 4,172 జనాభా ఉంది. ప్రగతికి కొలమానాలుగా నిర్దేశించిన తొమ్మిది అంశాల్లో ఈ గ్రామం ఇండెక్స్‌లో 65.34స్కోర్ సాధించింది. గ్రామంలోని 74 మహిళా సంఘాల్లో 800 మంది సభ్యులున్నారు. సంఘాలు రూ.2.7కోట్ల బ్యాంక్ రుణాలు పొందాయి. మండలంలోని 33 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు దుద్యాల మహిళలే 2,260 యూనిఫాంలు కుట్టి ఉపాధి పొందుతున్నారు. గ్రామంలో రెండు ప్రాథమిక పాఠశాలలు, ఒక జడ్పీ పాఠశాల ఉన్నాయి. వాటిల్లో 400 మందికిపైగా విద్యార్థులున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు బలవర్ధక ఆహారం, గర్భిణులు/బాలింతలకు పౌష్టికాహారం అందిస్తున్నారు. 206 వృద్ధాప్య, 251 వితంతు, 27 ఒంటరి మహిళ, 55 దివ్యాంగ పింఛన్లు పొందుతున్నారు. వీధుల్లో సీసీ రోడ్లు వేస్తున్నారు. 90 శాతం ఇళ్లకు మరుగుదొడ్లు నిర్మించుకున్నారు. పల్లె ప్రకృతివనంలో 2,500 మొక్కలు పెంచారు. పదెకరాల్లోని బృహత్ పల్లె ప్రకృతివంలో 25వేల మొక్కలు పెంచుతున్నారు. వర్మీ కంపోస్టు తయారీపై శ్రద్ధ తీసుకుంటున్నారు. ఐదు ట్యాంకులతో ఇంటింటికీ నీటి సరఫరా చేస్తున్నారు. ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. గర్భిణులు ప్రభుత్వాసుపత్రుల్లో డెలివరీ చేసుకునేలా ప్రోత్సహిస్తున్నారు. ఉపాధి పనులకు అధిక సంఖ్యలో కూలీలు హాజరై జీవనోపాధి పొందుతున్నారు.



గ్రామంలో బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్న కార్మికులు

ప్రజాభాగస్వామ్యంతోనే..

స్థానిక వనరుల సమర్థ వినియోగం, ప్రజాభాగస్వామ్యం, ప్రభుత్వ చేయూత, దీర్ఘకాలిక ప్రణాళికతోనే పంచాయతీలు సుస్థిరాభివృద్ధి .ల క్ష్యాలు సాధిస్తున్నాయి. పేదరికం, విద్య, ఆరోగ్యం, పర్యావరణ సమస్యల పరిష్కారానికి గ్రామ సభల్లో లక్ష్యాలు నిర్దేశించుకొని ముందుకు సాగుతున్నారు. పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించి డ్రా పౌట్స్‌ను తగ్గిస్తున్నారు. పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమీక్షలు నిర్వహిస్తూ మెరుగైన ఫలితాల సాధిస్తున్నారు.

ప్రణాళికతో ముందుకు సాగుతున్నాం



ప్రజాభాగస్వామ్యం, ప్రభుత్వ సహకారం, సమష్టి కృషితో దుద్యాల అభివృద్ధి సాధ్యమైంది. స్థానిక వనరులను సమర్థంగా వినియోగించుకుంటూ దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకు సాగుతున్నాం. ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకుంటూ ప్రజలు ఆర్థికంగా ఎదగాలి, పంచాయతీలు బలోపేతం కావాలి.

- మహేశ్‌కుమార్, ఎంపీడీవో, దుద్యాల

వికారాబాద్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

శాసనసభ స్పీకర్ ప్రసాద్‌కుమార్



కోట్‌పల్లి: మద్గుల్ తండాలో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న స్పీకర్ ప్రసాద్‌కుమార్

వికారాబాద్, ఏప్రిల్12(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో వికారాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. శనివారం వికారాబాద్ పట్టణ పరిధి మద్గుల్ చిట్టంపల్లి వద్ద వికారాబాద్-పరిగి నాలుగు లేన్ల రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 42మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, నాయకులు సత్యనారాయణ, కిషన్‌నాయక్, రాంచందర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

మెరుగైన రవాణా సౌకర్యానికే..

కోట్‌పల్లి: గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకే పెద్ద మొత్తంలో రోడ్ల నిర్మాణాలు చేపట్టినట్లు స్పీకర్ ప్రసాద్‌కుమార్ తెలిపారు. మండల పరిధిలోని మద్గుల్ తండా పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి తండా వరకు నిర్మించనున్న బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజల సౌకర్యం కోసమే ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అంతకు ముందు సేవాలాల్ మహరాజ్ మందిరాన్ని దర్శించుకుని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మైనార్టీ సెల్ జనరల్ సెక్రెటరీ వహీద్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు అయూబ్ అన్సారి, నర్సింగ్ నాయక్, రాచిరెడ్డి, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు..

ధారూరు: మండలంలోని వివిధ గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శనివారం స్పీకర్ ప్రసాద్‌కుమార్ శంకుస్థాపన చేశారు. ముందుగా మండల కేంద్రంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. అనంతరం గురుదోట్ల నుంచి టేకుల గడ్డ తండా వరకు, మైలారం నుంచి మైలారం కొత్త తండా వరకు బీటీ రోడ్డు నిర్మాణం, నాగారం నుంచి వయా మైలారం తరిగోపుల రోడ్డును రీబీటీ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు మాన్‌సింగ్, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, అశోక్ ముదిరాజ్, ఆర్టీఏ సభ్యుడు జాఫర్, హౌజింగ్ ఈఈ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

కులకచర్ల: బీఆర్.అంబేడ్కర్ రచించిన భారత రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత అని స్పీకర్ ప్రసాద్‌కుమార్ అన్నారు. కులకచర్ల మండలం పుట్టపహాడ్‌లో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి గురుకృప ఫంక్షన్ హాలులో జరిగిన సమావేశంలో మాట్లాడారు. అంబేడ్కర్ చేసిన రిజర్వేషన్‌లు పేదలకు అందుతున్నాయన్నారు. ఎస్సీ వర్గీకరణ చేపట్టిన సీఎం రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అన్నారు. కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్.ఆంజనేయులు, సొసైటీ చైర్మన్ మొగులయ్య, పాంబండ ఆలయ చైర్మన్ మైపాల్‌రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు భీమ్‌రెడ్డి, గోపాల్‌నాయక్, సీటీవో రాంచందర్‌నాయక్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



మాణిక్యం ఇంట్లో భోజనం చేస్తున్న ఎమ్మెల్యే యాదయ్య, అధికారులు

చేవెళ్ల, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య అన్నారు. శనివారం చేవెళ్లలోని అంబేడ్కర్ కాలనీలోని దళితుడైన కందవాడ మాణిక్యం ఇంట్లో ఆర్డీవో చంద్రకళ, తహసీల్దార్ కృష్ణయ్య, ప్యాక్స్ చైర్మన్‌లు డి.వెంకటరెడ్డి, కరుణాకర్‌రెడ్డిలతో కలిసి భోజనం చేశారు. భోజనం చేసి తిరిగి వస్తుండగా మహిళలు ఎమ్మెల్యేను కలిసి కాలనీలో మిషన్ భగీరథ నీరు సరిగా రావడం లేదని చెప్పారు. బోరు వేయించాలని కోరారు. సరిపడా నీరందించేలా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణలోనే పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో గుడిమల్కాపూర్ ఏఎంసీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్యగౌడ్, వైస్‌చైర్మన్ రాములు, శైలజాఆగిరెడ్డి, భీమయ్య, కృష్ణారెడ్డి, జనార్దన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్, దుర్గాప్రసాద్, కార్తీక్‌రెడ్డి, యాదయ్య, శ్రీనివాస్, మాణిక్యం, దయాకర్ ఉన్నారు.

న్యాయానికి అండగా నిలవాలి

షాద్‌నగర్ అర్బన్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): న్యాయవాద వృత్తి పవిత్రమైనదని, న్యాయం వైపు నిలిచి, వృత్తి ధర్మానికి పేరుతేవాలని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. షాద్‌నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైన వేణుగోపాల్‌రావు, ఇతర సభ్యులను శనివారం తన నివాసంలో సన్మానించారు. న్యాయం కోసం ఎందరో పేదలు కోర్టుకు వస్తారని, వారికి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, షాద్‌నగర్ ఏఎంసీ వైస్ చైర్మన్ బాబర్, మాజీ జడ్పీటీసీ మామిడి శ్యాంసుందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్ పాల్గొన్నారు.



వేణుగోపాల్‌రావును సన్మానిస్తున్న ఎమ్మెల్యే శంకర్

జీవో 129ను సవరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీహరినాయక్

కీసర, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): గ్రామ పరిపాలన బలోపేతం చేయడానికి, రైతులకు సత్వరం న్యాయం చేయాలని ప్రభుత్వం విడుదల చేసిన జీవో నంబర్ 129 సవరణ చేయాలని మేడ్చల్ జిల్లా రెవెన్యూ అధికారుల జాయింట్ యాక్షన్ కమీటీ అధ్యక్షుడు శ్రీహరి అన్నారు. జీవో 129ని సవరించాలనే డిమాండ్‌తో శనివారం కీసర ఆర్డీవో కార్యాలయంలో జాయింట్ యాక్షన్ కమిటీ అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రెవెన్యూ శాఖలో కొత్తగా 10,951 పోస్టులను మంజూరు చేసినందుకు, పాత వీఆర్‌వోలను తిరిగి రెవెన్యూ శాఖలోకి తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం అభినందనీయమన్నారు. అయితే జీవో 129లో కొన్ని సవరణలు చేయాలని కోరారు. పదో తరగతి చదువుకున్న వీఆర్‌వోలకు స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించడం వారి ఆత్మాభిమానం దెబ్బతీయడమేనన్నారు. ప్రభుత్వం వెంటనే జీవో 129ను సవరించాలని, లేదంటే జీపీవోగా ఆప్షన్ తీసుకునేందుకు ఒక్క వీఆర్‌వో కూడా సిద్ధంగా లేరని తెలిపారు. కార్యక్రమంలో ప్రతిభ, రమేష్, రాజు, మల్లేష్, విజయ్, హరీష్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు

తలకొండపల్లి, ఏప్రిల్12(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం ఏర్పాటు కోసం గట్టిప్పలపల్లి గ్రామస్తులు చేస్తున్న దీక్షలు శనివారం 158వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా దీక్షల్లో కూర్చున్న జేఏసీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసే 11 కొత్త మండలాల్లో గట్టిప్పలపల్లిని చేర్చాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల వరకు మండల కేంద్రంగా ప్రకటించకపోతే ఎన్నికలను బహిష్కరిస్తామని హెచ్చరించారు.



దీక్షలో జేఏసీ నాయకులు

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు



సార్లరావులపల్లిలో పెద్దమ్మ తల్లికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

కందుకూరు, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి):మండలంలోని సార్లరావులపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మతల్లి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. గ్రామ మాజీ సర్పంచ్ జర్పుల రజితాప్రవీణ్‌నాయక్ ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో ఆలయాన్ని నిర్మించారు. ఈ నెల 11 నుంచి 13 వరకు నిర్వహిస్తున్న ఉత్సవాల సందర్భంగా శనివారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుంచి ప్రాతఃకాల మంటప పూజలు, హోమాలు, ధ్యానాధివాసం నిర్వహించారు. ఈ సందర్భంగా కసిరెడ్డి నారాయణరెడ్డి హోమగుండం వద్ద పూజలు చేశారు. అనంతరం గ్రామస్తులు ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ట్రైకర్ మాజీ చైర్మన్ రామచంద్రనాయక్, కడ్తాల్ మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్, మాజీ సర్పంచ్ గోవర్ధన్ నాయక్, నాయకులు లక్పతి, శ్రీనునాయక్, శ్రీరామనాయక్, భీంరావునాయక్, నాగేష్ పాల్గొన్నారు.

ముగిసిన బ్రహ్మోత్సవాలు

కడ్తాల్: మండల కేంద్రంలోని శ్రీ విజయగణపతి, శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం వైభవంగా ముగిశాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. చివరి రోజు చక్రతీర్థం, అభిషేకం, స్వామివారి పల్లకీ సేవ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు పోకల బస్వరాజు రాజమణి, సంతోష్, మల్లికార్జున్, దిలీప్‌కుమార్, సాయికుమార్, సరిత, భార్గవి, మౌనిక, వెంకటరెడ్డి, శ్రీధర్, కృష్ణయ్య, శ్రీకాంత్, అంజయ్య, రామశర్మ, వినయ్‌కుమార్ పాల్గొన్నారు.



పల్లకీ సేవలో పాల్గొన్న భక్తులు

వేతనాలు చెల్లించకుంటే ఉద్యమిస్తాం

శామీర్‌పేట, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): పారిశుద్ధ్య కార్మికులకు నాలుగు నెలల జీతాలను వెంటనే ఇవ్వకుంటే బీజేపీ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని చేపడుతామని బీజేపీ మండల అధ్యక్షుడు కొర్వి కృష్ణ హెచ్చరించారు. లాల్‌గడి మలక్‌పేట పంచాయతీ వద్ద కార్మికులు చేపట్టిన సమ్మె శనివారం 11వ రోజుకు చేరింది. ఈ సమ్మెకు శనివారం బీజేపీ శామీర్‌పేట మండల అధ్యక్షుడు కొర్వి కృష్ణ, పార్టీ ఇతర నాయకులు, కార్యకర్తలు సంఘీభావం తెలుపుతూ మద్దతునిచ్చారు.



కార్యాలయం వద్ద నినాదాలు చేస్తున్న పంచాయతీ కార్మికులు, నాయకులు

పుర వీధుల్లో వేంకటేశ్వరుడి రథోత్సవం

షాద్‌నగర్ అర్బన్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామి రథోత్సవం పట్టణ వీధుల్లోకి వచ్చి భక్తులకు దర్శన భాగ్యం కల్గించింది. స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా అత్యంత భక్తిశ్రద్ధలతో రథోత్సవాన్ని నిర్వహించారు. శనివారం వేకువజామున ప్రధాన పూజారి శ్రీనివాసచార్యుల బృందం రథానికి పూజలు చేసింది. అనంతరం మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు సమక్షంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొబ్బెరి కాయ, గుమ్మడి కాయలు కొట్టి రథాన్ని ప్రారంభించారు. వేంకటేశ్వరస్వామి ఆలయం చుట్టూ ప్రదర్శనగా తిరిగిన రథం షాద్‌నగర్‌లోని పాత జాతీయ రహదారి మీదుగా కాలేజీ రోడ్డు, వినాయకగంజ్, పటేల్ రోడ్డు, మెయిన్ రోడ్డు, పరిగి రోడ్డు, నాగులపల్లి రోడ్డు, ఫరూఖ్‌నగర్ ప్రధాన వీధుల మీదుగా ఆలయానికి చేరుకుంది. రథోత్సవానికి అడుగడుగునా భక్తులు కొబ్బెరి కాయలు కొడుతూ, మంగళహారతులతో నీరాజనం పట్టారు. నాగర్‌కర్నూల్ జిల్లా యాదిరెడ్డిపల్లికి చెందిన తుమ్మ చిన్నపురెడ్డి పంపిన పందెం గిత్తలు రథోత్సవం ముందు నడిచి ఆకర్షణగా నిలిచాయి. అనంతరం స్వామికి చక్రస్నానం చేయించారు. సాయంత్రం బండ్లు తిరుగడం, జాతరతో బ్రహ్మోత్సవాలు ముగిశాయి. వారం రోజులుగా కొనసాగిన కల్యాణోత్సవాలు, పూజలతో ఆలయంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. పాల్గొన్న భక్తులకు స్థానిక ప్రముఖు వ్యాపారి రామ్మోహన్‌రావు అల్పాహారం వడ్డించారు. కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ ఎన్.నవీన్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాబయ్య, పట్టణ ప్రముఖులు బాల్‌రాజ్‌గుప్తా, వెంకటసాయిశ్వర్‌రెడ్డి, నటరాజ్, నర్సింహ, అంతయ్య, కిషోర్, ప్రకాశ్‌గౌడ్, రాంభూపాల్, బాల్‌రాజ్‌గౌడ్, చెన్నయ్య, మోహన్, రఘు, బస్వం, విజయ్‌కుమార్‌రెడ్డి, నర్సింహులుగుప్తా, బాల్‌రాజ్, భాస్కర్‌గౌడ్ పాల్గొన్నారు.



వేంకటేశ్వరుడి రథాన్ని లాగుతున్న ఎమ్మెల్యే శంకర్, మాజీ ఎమ్మెల్యే నర్సింహులు


ఘట్‌కేసర్: హనుమాన్ విజయోత్సవంలో బైక్‌ర్యాలీ


పరిగి: హనుమాన్ ఆలయంలో ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి పూజలు


తాండూరు: హనుమాన్ విజయోత్సవ ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి తదితరులు

దుద్యాల: పోలెపల్లిలో ఎత్తైన ఆంజనేయ స్వామి విగ్రహానికి క్షీరాభిషేకం చేసిన యువకులు




మోమిన్‌పేట్: ఎన్కతలలో హనుమాన్ రథోత్సవంలో చిన్నారులు, భజన భక్తులు

శామీర్‌పేట్: దేవరయాంజాల్‌లో శ్రీసీతారామచంద్ర స్వామి రథాన్ని భక్తిశ్రద్ధలతో లాగుతు తింపుతున్న గ్రామ నాయకులు, భక్తులు



ఘనంగా హనుమాన్ జయంతి

● ఆలయాల్లో ప్రత్యేక పూజలు ● పల్లెలు, పట్టణాల్లో శోభాయాత్రలు ● భక్తులకు అన్నదానం

హనుమాన్ జయంతి సందర్భంగా వికారాబాద్, మేడ్చల్ జిల్లాల్లో శనివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. పలు చోట్ల శోభాయాత్రలు నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈసందర్భంగా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆలయాల వద్ద భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

- ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్, ఏప్రిల్ 12


చౌడాపూర్: హనుమాన్ జయంతిలో గ్రామస్తులు


ఘట్‌కేసర్ రూరల్: మేడ్చల్‌లో హనుమాన్ శోభాయాత్ర ర్యాలీ ప్రారంభిస్తున్న నాయకులు


కోట్‌పల్లి: అన్నసాగర్ గ్రామంలో హనుమాన్ శోభాయాత్ర

కొడంగల్ రూరల్: సిద్దనొంపు ఆలయంలో 6 ఫీట్ల అగరుబత్తిని వెలిగిస్తున్న అర్చకులు




వికారాబాద్: బండబావిలో భక్తులు


బొంరాస్‌పేట్: శివాంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న యువకులు


కొడంగల్: హనుమాన్ జయంతిలో హిందూవాహిని సభ్యులు, యువకులు


కులకచర్ల: హనుమాన్ జయంతిలో డీసీసీ ఉపాధ్యక్షుడు భీమ్‌రెడ్డి


బషీరాబాద్: స్టేషన్ హనుమాన్ ఆలయం వద్ద అన్నదానం చేస్తున్న సొసైటీ వైస్ ఛైర్మన్, ఎస్ఐ శంకర్


దోమ: కొండయపల్లి ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి

కులకచర్ల, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని బీజేపీ రాష్ట్ర నాయకుడు కరణం ప్రహ్లాద్ రావు అన్నారు. మండలంలోని బొంరెడ్డిపల్లిలో శనివారం గావ్ చలో బస్తీ చలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సహపంక్తి భజనం చేశారు. అనంతరం రోడ్లు శుభ్రపర్చారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్యగౌడ్ పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ రూరల్: ఘట్‌కేసర్ మున్సిపాలిటీ, అవుశాపూర్‌లో శనివారం బీజేపీ చేపట్టిన గావ్ చలో, బస్తీ చలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి పాల్గొని అవుశాపూర్‌లో స్వచ్ఛ్‌భారత్, కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్దిదారులతో చర్చించారు.

ధారూరు: నాగారం, నాగసమందర్ గ్రామాలలో శనివారం బీజేపీ నాయకులు గావ్ చలో కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించి ఆలయాలు, అనుపత్రులను సందర్శించారు. చెరువులు, కుంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా దిశా కమిటీ మెంబర్ వి.నందు, నాయకులు వివేకనందారెడ్డి, రాజేందర్ గౌడ్, రవీందర్ గౌడ్, మణికంఠ రెడ్డి పాల్గొన్నారు.

ఆలయాల్లో ఆధ్యాత్మిక శోభ


దుద్యాల: హోమం నిర్వహిస్తున్న భక్తులు

దుద్యాల, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఆలయాల్లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. మండలంలోని పోలెపల్లి శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో శనివారం పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి ఆలయంలో పూజలు చేశారు. ఆలయంలో నిర్వహించిన హోమ కార్యక్రమంలో దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు.

కులకచర్ల: మండలంలోని బండవెల్కిచర్ల పాంబండ ఆలయంలో శనివారం రుద్రహోమంను ఘనంగా నిర్వహించారు. మూడు నెలలుగా ప్రతీ నెల పౌర్ణమి రోజు పాంబండ ఆలయంలో శ్రీ రామలింగేశ్వరస్వామికి అర్చకులు పాండు శర్మ నేతృత్వంలో ప్రత్యేక రుద్రహోమం నిర్వహిస్తున్నారు. అనంతరం స్వామివారి పల్లకీ సేవ నిర్వహించారు. ఆలయ చైర్మన్ కోట్ల షైపాల్‌రెడ్డి దగ్గర ఉండి పర్యవేక్షించారు.

కీసర రూరల్: నాగారం మున్సిపాలిటీ 7వ వార్డులోని శ్రీ వేంకట మరకత చంద్రమౌళీశ్వర హనుమాన్ దేవస్థానం మొదటి వార్షికోత్సవాన్ని నేటి నుంచి మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ గూడూరు ఆంజనేయులుగౌడ్, ప్రధాన కార్యదర్శి కౌకుంట్ల అనంతర్‌రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పూజా కార్యక్రమాల్లో భాగంగా హంపీవిరూపాక్ష విద్యారణ్య భారతిస్వామి, మధుసూదనానందస్వామిలు విచ్చేసి ప్రవచనం చేయనున్నట్లు తెలిపారు.

ఎన్నెపల్లిలో శివపార్వతుల కల్యాణం

వికారాబాద్: వికారాబాద్ పట్టణంలోని ఎన్నెపల్లిలో గల హనుమాన్ దేవాలయంలో శనివారం శివ పార్వతుల కల్యాణం కనుల పండుగగా నిర్వహించారు. ఆలయంలో శివపార్వతుల విగ్రహాలు ప్రతిష్ఠించి సంవత్సరం పూర్తి కావడంతో ప్రత్యేక పూజలు చేశారు.


వికారాబాద్: శివపార్వతుల కల్యాణోత్సవం

ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శివ పార్వతుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మాజీ కౌన్సిలర్లు అనంత్‌రెడ్డి, రత్నారెడ్డి, నాయకులు విజయభాస్కర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

నవగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

దోమ: మండలంలోని బద్యనాయక్ తండాలో శ్రీ అభయాంజనేయస్వామి ధ్వజస్తంభం, శివాలయ నందీశ్వర, గణపతి నవగ్రహ, నాగదేవత విగ్రహాల ప్రతిష్ఠాపనలో పరిగి మాజీ ఎమ్మెల్యే కే.మహేశ్‌రెడ్డి శనివారం పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, మల్లేశం, అంజనేయులు, శ్రీకాంత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

పాముకాటుతో రైతు మృతి


రైతు రాజు(ఫైల్)

మర్పల్లి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): పొలంలో పని చేస్తుండగా పాము కాటుకు గురైన రైతు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ సంఘటన మర్పల్లి మండలం కల్కోడ గ్రామంలో శనివారం జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కల్కోడ గ్రామానికి చెందిన పసుల రాజు(40) 2వ తేదీన తన వ్యవసాయ పొలంలో పనులు చేస్తుండగా పాముకాటుకు గురయ్యాడు. చికిత్స నిమిత్తం మర్పల్లి నుంచి సంగారెడ్డి ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని గాంధీనగర్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సురేశ్ తెలిపారు.

ఎక్సైజ్ అధికారుల దాడులు

కొడంగల్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఎక్సైజ్ శాఖ జిల్లా అధికారి విజయభాస్కర్‌రెడ్డి ఆదేశానుసారం శనివారం సూపరింటెండెంట్ ఎన్.శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో అధికారులు దాడులు నిర్వహించారు. కల్తీకల్లు తయారీకి ముడి సరుకులుగా ఉపయోగించే అల్ప్రాజోలం, డైజోఫామ్, క్లోరల్ హైడ్రెట్ గురించి బొంరాస్‌పేట్ మండలంలోని బురాన్‌పూర్, యాలాల మండలం ముద్దాయిపేట గ్రామంలో తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో ఎలాంటి నిషేధిత పదార్థాలు లభించలేదని అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో కొడంగల్, తాండూర్, పరిగి, వికారాబాద్ ఎక్సైజ్ సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు. ఎవరైనా కల్తీకల్లును తయారు చేసినా, తయారీకి ఉపయోగించే పదార్థాలు కలిగి ఉన్నా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని కొడంగల్ సీఐ వెంకటేశ్ అన్నారు.

గ్రంథాలయాలకు మహర్దశ!

(7వ పేజీ తరువాయి)

మొదటి అంతస్థు నిర్మించనున్నారు. తాండూరులో గ్రంథాలయం కొనసాగుతున్న స్థలంలోనే కొత్త భవనం నిర్మించనున్నారు. కొడంగల్‌లో గత ప్రభుత్వ హయాంలోనే గ్రంథాలయ భవనం నిర్మించినా పాఠకులకు, విద్యార్థులకు, నిరుద్యోగ యువత, మహిళలకు సౌలభ్యకరంగా లేదనే వాదన వినిపిస్తోంది. డిగ్రీ కళాశాల లేదా పాత మునిసిపల్ భవనం స్థలాలను పరిశీలిస్తున్నారు. ఎక్కడ సౌలభ్యంగా ఉంటే అక్కడ కొత్త భవనం నిర్మించనున్నారు. పరిగిలో ప్రస్తుతం కొనసాగుతున్న గ్రంథాలయం భవనం ముందు భాగంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించారు. గ్రంథాలయంలోకి వెళ్లాలంటే షాపుల మధ్యలో ఉన్న ఖాళీ స్థలంలో నుంచి వెళ్లాల్సి ఉంటుంది. ఆర్టీసీ బస్ స్టేషన్‌కు అతి సమీపంలో ఉన్న ఈ గ్రంథాలయాన్ని వేరే చోటకు మార్చనున్నారు. కొత్త గ్రంథాలయ భవనం ఎక్కడ నిర్మించాలనే విషయమై అక్కడి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, కలెక్టర్ ప్రతీక్‌జైన్ ఓ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

బీజేపీ కుట్రలను తిప్పికొట్టాలి

పెద్దేముల్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): దేశంలోని పెద్ద కుబేరుల కోసం రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ చేస్తున్న కుట్రను తిప్పికొట్టాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన జైబాపు, జైభీం, జైసంవిదాన్ అభియాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో భాగంగా పెద్దేముల్ మండలం తట్టెపల్లి, ఓమ్లానాయక్‌తండా గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించి పాదయాత్ర నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఫహీంఖురేషి, రాజీవ్‌రెడ్డి, ధారాసింగ్, అంజయ్య, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

బషీరాబాద్: రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్‌తోనే సాధ్యమని బషీరాబాద్ ఏఎంసీ చైర్మన్ జి.మాధవరెడ్డి, సొసైటీ చైర్మన్ ఎ.వెంకట్‌రాంరెడ్డి అన్నారు. మండలంలోని రెడ్డిఘణాపూర్, మంతట్టి, కంసాన్‌పల్లి, కొర్విచెడ్,


తట్టెపల్లిలో పాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్యే

కొర్విచెడ్‌ఘని తదితర గ్రామాల్లో శనివారం జైబాపు, జైభీం, సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఆ పార్టీ మండలాధ్యక్షులు కలాల్ నర్సింహులుగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ అజయ్‌ప్రసాద్, ఏఎంసీ వైస్‌చైర్మన్ చందర్‌నాయక్ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్‌తో పేదలకు మెరుగైన వైద్యం


చెక్కు అందజేస్తున్న వజ్రేష్‌యాదవ్

ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) సీఎం రిలీఫ్‌ఫండ్‌తో పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ తెలిపారు. అవుశాపూర్‌కు చెందిన ఎర్రోళ్ల జ్యోతి కుటుంబసభ్యులకు శనివారం ఆయన రూ.60వేల సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేశారు.

కులకచర్ల: సీఎం సహాయనిధి పేదలకు వరంలాంటిదని డీసీసీ ఉపాధ్యక్షుడు భీమ్‌రెడ్డి అన్నారు. తిరుమలాపూర్ గ్రామానికి చెందిన వార్ల నర్సింహులుగౌడ్‌కు రూ.60వేలు, కులకచర్లకు చెందిన కాటంపల్లి అంజయ్యకు రూ.20వేలు, వారువాల అంజిలయ్యకు రూ.28వేలు మంజూరు కాగా చెక్కులను అందజేశారు.

బొంరాస్‌పేట్: పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ అండగా ఉంటుందని కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్ అన్నారు. మండలంలోని నాందర్‌పూర్‌లో శనివారం కుమ్మరి సురేందర్‌కు ప్రభుత్వం ద్వారా మంజూరైన రూ.లక్ష సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. అదేవిధంగా మండలంలోని బాపల్లితండాకు చెందిన కేతావత్ సీతాబాయికి మంజూరైన రూ.38వేలు సీఎంఆర్ఎఫ్ చెక్కును కాంగ్రెస్ నాయకులు అందించారు.

ప్రభుత్వ ఆస్పత్రికి వైద్య పరికరాలు అందజేత


సీసీఐ సీఎండీ సంజయ్ జీఎం శరత్‌కుమార్‌తో చర్చిస్తున్న ఎమ్మెల్యే

తాండూరు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): తాండూరు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి సీసీఐ కర్మాగారం రూ.5లక్షల విలువైన మానిటరీ కిట్, ఈసీజీ ఫ్రీజ్ తదితర పరికరాలను సీసీఐసీ ఎండీ సంజయ్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జీఎం శరత్ కుమార్, ఆస్పత్రి సూపరింటెండెంట్ రవి కుమార్ పాల్గొన్నారు.


రాష్ట్ర స్థాయి టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ

తాండూరు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): తాండూరు శ్రీచైతన్య హై స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచారు. శనివారం లాప్‌ట్యాప్‌ను గెలుచుకున్న విద్యార్థినితో పాటు ప్రతిభ కనబరిచిన దాదాపు 60 మంది విద్యార్థులను తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్


ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో ఉపాధ్యాయబృందం

, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

సీఎంను కలిసిన నర్సింహులు గౌడ్



యాలాల, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని యాలాల మండలం పగిడ్యాల్‌కు చెందిన తాండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈ.నర్సింహులు గౌడ్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.

బీఆర్ఎస్ బంట్వారం మండల అధ్యక్షుడిగా మల్లేశం


మల్లేశం

బంట్వారం ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): టీఆర్ఎస్ బంట్వారం మండల అధ్యక్షుడిగా దుర్గం చెరువు మల్లేశంను నియమించారు. జిల్లా కేంద్రంలోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి జిల్లా పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ సమక్షంలో మల్లేశంకు బాధ్యతలు అప్పగించారు.

చలివేంద్రం ప్రారంభం

పరిగి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): శ్రీసత్యసాయి సేవాసమితి సేవలు అభినందనీయమని పరిగి మాజీ ఎంపీపీ కె.అరవింద్‌రావు, పూడూరు మాజీ జడ్పీటీసీ ఎంపీ మేఘమాలలు అన్నారు. సాయిసేవా సమితి ఆధ్వర్యంలో శనివారం పరిగి ఆర్టీసి బస్టాండ్‌లో అసిస్టెంట్ మేనేజర్ సోంమ్లానాయక్‌తో కలిసి చలివేంద్రాన్ని ప్రారంభించారు.

పేదల ఆకలి తీర్చడమే ధ్యేయం

దుద్యాల, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): పేదల ఆకలి తీర్చడమే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి అన్నారు. మండలంలోని అల్లిఖాన్‌పల్లిలో శనివారం కాంగ్రెస్ నాయకులతో కలిసి సన్నబియ్యం పంపిణీ చేశారు.

మర్పల్లి: స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఆదేశానుసారం మండలంలోని బూచన్‌పల్లి రేషన్ దుకాణంలో శనివారం కాంగ్రెస్ నాయకులతో కలిసి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రవీందర్ సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు.

ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి

యాలాల, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి సాయంతో అన్ని గ్రామాలు అభివృద్ధి చెందుతాయని యాలాల మండల పగిడ్యాల గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు రఘురాంరెడ్డి అన్నారు. గ్రామానికి మంజూరైన రూ.20లక్షల రూపాయల సీసీరోడ్డు పనులను శనివారం ప్రారంభించారు.

బొంరాస్‌పేట్: మండల కేంద్రంలో రూ.10లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు పనులకు శనివారం పీఏసీఎస్ చైర్మన్ జయకృష్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సింహులుగౌడ్ ప్రారంభించారు.

కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడిగా నియమించాలి

బంట్వారం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడిగా నూర్నంపల్లి నర్సింహులుకు అవకాశం కల్పించాలని మర్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిర్రా ఇసాక్ అన్నారు. ఆయన శనివారం బంట్వారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. బంట్వారం మండల కేంద్రానికి చెందిన నూర్నంపల్లి నర్సింహులు పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారని తెలిపారు.

సైబర్ నేరాలతో అప్రమత్తంగా ఉండాలి

కోట్‌పలి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాలు మూఢనమ్మకాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ గఫర్ తెలిపారు. మండలంలోని జిన్నారం గ్రామంలో శుక్రవారం రాత్రి కళాజాతబృందంతో అవగాహన కల్పించారు.

ఘనంగా పోషక వారోత్సవాలు

దోమ, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జహంగీర్ సాబ్ తండాలో శనివారం పోషక వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. గర్భిణి మహిళలకు అంగన్‌వాడీ టీచర్లు సీమంతం నిర్వహించారు. బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు.

విద్యార్థులు ఏఐపై దృష్టిసారించాలి


విద్యార్థులతో మాట్లాడుతున్న నర్సింహారెడ్డి

మేడ్చల్ టౌన్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు అర్టిఫిషియల్ ఇంటలిజెన్స్(ఏఐ)పై దృష్టిసారించాలని విద్యాశాఖ డైరెక్టర్ నర్సింహారెడ్డి తెలిపారు. పట్టణంలోని ప్రాథమిక పాఠశాలను శనివారం ఆయన సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు.